రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలి

కొండాపూర్, ఏప్రిల్ 24 : ఐటీ కారిడార్‌లో వర్షాకాలానికి ముందే రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసి, ట్రాఫిక్ సజావుగా సాగేలా చూడాలని సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డాక్టర్ గజారావు భూపాల్ జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు. గురువారం శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి, మాదాపూర్ జోన్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్‌లతో కలిసి ఆయన ఐటీ కారిడార్‌లోని హెచ్‌సీయూ డిపో జంక్షన్, కొండాపూర్ ఆర్టీఏ ఆఫీస్ , అంజయ్యనగర్ లేబర్ అడ్డా, గచ్చిబౌలి జెడ్‌పీ హైస్కూల్ ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. వర్షాకాలానికి ముందే పూర్తి చేసేలా ముమ్మరంగా ప నులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు. కార్యక్రమంలో గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సురేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

కూకట్‌పల్లి సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా రవికుమార్

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 24: కూకట్‌పల్లి సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా పి.రవి కుమార్ బాధ్యతలు స్వీ కరించారు. మూసాపేట్ సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా కొనసాగుతున్న ఇంద్ర సేన కూ కట్‌పల్లి సర్కిల్ ఇన్‌చార్జి ప్రాజెక్టు ఆఫీ సర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తించా రు. గురువారం కూకట్‌పల్లి సర్కిల్‌కు ప్రా జెక్ట్ ఆఫీసర్‌గా రవికుమార్ బాధ్యతలు చేపట్టడంతో.... ఇకపై ఇంద్ర సేన మూ సాపేట్ సర్కిల్ ప్రాజెక్టు ఆఫీసర్‌గా కొన సాగుతారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ.... పట్టణంలోని మహిళల అభ్యున్నతి, పేద ల అభివృద్ధి కోసం పని చేస్తానని తెలిపారు.

జీడిమెట్ల చౌరస్తాలో కశ్మీర్ ఉగ్రదాడి మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పిస్తున్న దృశ్యం

గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఉగ్ర దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన..

కొవ్వొత్తులతో ఉగ్రదాడి మృతులకు నివాళి..

సిటీ బ్యూరో, ఏప్రిల్ 24 (నమస్తే తెలంగాణ): కశ్మీర్ ఉగ్రదాడి మృతులకు జీడిమెట్ల వాసులు కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. సుచిత్ర చౌరస్తా నుంచి గురువారం భారీ ర్యాలీగా వెళ్లి జీడిమెట్ల చౌరస్తాలోని గాంధీ విగ్రహం దగ్గర మానవహారం ఏర్పాటు చేశారు. హిందువులంతా ఐక్యంగా ఉండి పాకిస్థాన్ ఉగ్ర కుట్రలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమా ప్రైడ్ గేటెడ్ కమ్యూనిటీ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, టీఎన్ ఆర్ నార్త్ సిటీ రెసిడెన్సీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు హాజరై నివాళులర్పించారు.

దాడి పిరికిపంద చర్య

కొండాపూర్, ఏప్రిల్ 24: దేశ సరిహద్దు జమ్మూ కశ్మీర్ పహల్గాంలో పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేసిన దాడి పిరికిపంద చర్య అని తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. సగర సంఘం ఆధ్వర్యంలో గచ్చిబౌలి అంజయ్య నగర్‌లో ఉగ్ర దాడులను నిరసిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తూ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా ప్లకార్డులను ప్రదర్శించారు. కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ.. నరమేధం సృష్టిస్తున్న ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్‌ను ప్రపంచ దేశాలు ఏకాకిని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. 28 మంది పర్యాటకులను అతి దారుణంగా కాల్చి చంపి నరమేధం సృష్టించిన పాకిస్తాన్‌తో భవిష్యత్తులో దౌత్య సంబంధాలను పెట్టుకోవద్దని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఉగ్రవాద సంస్థలను ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ ప్రభుత్వానికి భారతదేశం ఏ విధంగా కూడా సహకరించకూడదని అభిప్రాయపడ్డారు. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలకు సహకరించే వ్యక్తులను గుర్తించి దేశం నుంచి తరిమేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సగర సంఘం మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

జగద్గిరిగుట్ట, ఏప్రిల్ 24: కశ్మీర్‌లో టూరిస్టులపై ఉగ్రదాడికి పాల్పడడం పాకిస్తాన్ పిరికిపంద చర్య అని పలువురు విమర్శించారు. ఈ సంఘటనను నిరసిస్తూ ఐఎన్‌టీ యూసీ సభ్యులు జగద్గిరిగుట్టలో ర్యా లీ తీశారు. మృతులకు నివాళులర్పించి కుటుంబాలకు సంతాపం తెలిపారు. వరమ్మ, అయిలయ్య, ప్రవీణ్, జనార్ధన్ పాల్గొన్నారు.

● అవర్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లాస్ట్ బస్ స్టాప్ నుంచి అవుట్ పోస్ట్ వరకు క్యాండిల్ ర్యాలీ తీశారు. ఉగ్రవాద దాడులకు తగిన గుణపాఠం భారత్ తెలుపుతుందన్నారు. టెర్రరిస్టులను కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

ఉగ్రదాడికి నిరసనగా జగద్గిరిగుట్టలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐఎన్‌టీ యూసీ సభ్యులు

అవర్ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో క్యాండిల్ ర్యాలీ ..

పరామర్శ..

బాలానగర్, ఏప్రిల్ 24 : ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్, వల్లబ్ నగర్‌లో నివాసం ఉండే మచుకూరి నరసింహ అనారోగ్యంతో మృతి చెందాడు. గురువారం ఆయన స్వగృహంలో నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఓల్డ్ బోయిన్‌పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నరసింహ చిత్రపటం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు. నరసింహ మన మధ్య లేకపోవడం ఆయన కుటుంబానికి తీరని లోటుఅని ఆవేదన వ్యక్తం చేశారు. నరసింహ కుమారుడు రమేశ్ కుటుంబ సభ్యులను ఓదార్చి.. తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నరసింహ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిసిన పలువురు

దుండిగల్, ఏప్రిల్24: దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు, తదితరులు గురువారం మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కలిశారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి.. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో జరగబోయే శుభకార్యక్రమాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు...

ఆర్ట్ గ్యాలరీలో చిత్ర ప్రదర్శన

మాదాపూర్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో గురువారం చిత్రకారిణి ఇషిత వేసిన పలు చిత్రాలతో 'క్వెస్ట్ ఫర్ లైట్ ' పేరిట చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆర్టిస్ట్ మధు కురువ హాజరై చిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. అనంతరం ప్రదర్శనలో ఉంచిన చిత్రాలను కళాకారులతో కలిసి తిలకించారు. ప్రదర్శనలో 35 చిత్రాలు, ఏప్రిల్ 28 వరకు సందర్శకుల సౌకర్యార్థం ప్రదర్శించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మారేడు రాము, తదితరులు పాల్గొన్నారు.

– కొండాపూర్, ఏప్రిల్ 24

నలుగురు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది బదిలీ

మియాపూర్, ఏప్రిల్ 24: శేలిలింగంపల్లి జోన్ పరిధిలో నలుగురు ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి స్థానచలనం కల్పిస్తూ జోనల్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ పేషీలో పని చేస్తున్న ముగ్గురు కంప్యూటర్ ఆపరేటర్లు రజనీకాంత్, చంద్రమౌళి, సంతోశ్‌కుమార్‌తో పాటు శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో పనిచేస్తున్న కృష్ణను బదిలీ చేశారు. ఈ మేరకు రజనీకాంత్, సంతోశ్‌కుమార్‌లను సర్కిల్ 19కు, చంద్రమౌళిని సర్కిల్ 21కు, కృష్ణను సర్కిల్ 22 కు బదిలీ చేస్తూ జోనల్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాల గోడపత్రిక ఆవిష్కరణ

ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

కేపీహెచ్‌బీ కాలనీ, ఏప్రిల్ 24: కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యే కృష్ణారావు చేతుల మీదుగా ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్‌లోని విజయ గణపతి దేవాలయంలో ఈనెల 28 నుంచి మే 2 వరకు... శంకర జయంతి ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని, ఈ వేడుకల్లో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీశ్‌అరోరా, భక్త మండలి సభ్యులు శేఖర్ రెడ్డి, కోదండరామ య్య, శ్రీనివాస్, దాశరథి, హనుమంతరావు, సాయిశ్రీనివాస్, రాజేశ్‌రాయ్ పాల్గొన్నారు.

నాలా పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జీడిమెట్ల, ఏప్రిల్ 24 : నాలా పూడికతీత పనులను త్వరితగతిన పూర్తి చేయాలని చింతల్ డివిజన్ కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ అన్నారు. గురువారం చింతల్ డివిజన్ పరిధిలోని రంగానగర్‌లోని నాలాను ఏఈ అశోక్, ఎన్ఎసీ ఏఈ నాగరాజు, స్థానిక నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నాలాలో చెత్త, మట్టి పేరుకుపోవడంతో డ్రైనేజీలైన్‌లు జామ్ అవుతున్నాయన్నారు. నాలాను పూర్తిగా క్లీన్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రంగా నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వరప్రసాద్, రాఘవులు, రాంప్రసాద్, నర్సయ్య, రెడ్డి పద్మ, లక్ష్మీనర్సయ్య, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించండి

తాగునీటి సమస్యలు పరిష్కరించాలని కార్పొరేటర్‌ను కోరుతున్న పర్వత్‌నగర్ మహిళలు

అల్లాపూర్, ఏప్రిల్ 24: అల్లాపూర్ డివిజన్, పర్వత్‌నగర్‌లో లోప్రెషర్ కారణంగా సరిపడా తాగునీరు సరఫరా కావడం లేదని మహిళలు పెద్ద ఎత్తున వార్డు కార్యాలయానికి వచ్చి కార్పొరేటర్ సబిహ బేగం వద్ద తమ గోడును వెళ్లబుచ్చారు. లో ప్రెషర్‌తో 20 నుంచి 30 నిమిషాలు మాత్రమే తాగునీరు సరఫరా చేస్తున్నారన్నాని అన్నారు. దీంతో ట్యాంకర్లతో నీళ్లను తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గంటకు పైగా తాగునీరు సరఫరా అయ్యేవని, అయితే కాంగ్రెస్ పాలనలో నల్లా ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని మండిపడ్డారు. ఇప్పటికైనా మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు.

జల్సాల కోసం బైక్‌లు చోరీలు

ఇద్దరు అరెస్ట్..

జువైనల్ హోంకు మరో ఇద్దరు

మూసాపేట ఏప్రిల్ 24: జల్సాలకు అలవాటు పడి డబ్బుల కోసం ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు యువకులను బాలానగర్ సీసీఎస్ బృందం, కూకట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేయగా, మరో ఇద్దరు బాలలను జువైనల్‌హోంకు తరలించారు. వారి నుంచి తొమ్మిది బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింతల్‌కు చెందిన మామిడి తేజ్ దీప్(19), తాటికాయల చందు (21), ఇద్దరు మైనర్లు(15, 17) స్నేహితులు. జల్సాలకు అలవాటు పడిన వీరు బైక్ చోరీలు మొదలుపెట్టారు. సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో బైక్ చోరీలు మొదలుపెట్టారు. ఫిర్యాదులు అందుకున్న బాలానగర్ సీసీఎస్ పోలీసులు, కూకట్‌పల్లి పోలీసుల సమన్వయంతో దర్యాప్తు చేపట్టారు. సమీపంలోని సుమారు 100 సీసీ ఫుటేజ్‌ల ఆధారంగా నిందితులను గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 3 బైక్‌లు, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో 2, బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 1, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 1, దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 1, నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో 1 బైక్.. మొత్తం 9 బైక్‌లను దొంగలించినట్లు తెలిపారు. నిందితుల నుంచి 9 బైకులను స్వాధీనం చేసుకొని.. వారిని అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు.

అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ

'నమస్తే' ఎఫెక్ట్

కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 24: అక్రమ నిర్మాణాలపై అధికారులు స్పందించారు. గురువారం 'నమస్తే తెలంగాణ'లో వెలువడిన 'అధికారుల అండదండలతో అక్రమ నిర్మాణాలు' అనే శీర్షికపై వచ్చిన కథనానికి స్పందించారు. ఎట్టకేలకు అక్రమ నిర్మాణాల దారులకు నోటీసులు జారీ చేశారు. తదుపరి చర్యలపై డిమాలేషన్ టీంకు రిపోర్ట్ చేశామని కుత్బుల్లాపూర్ టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్ రమేశ్ 'నమస్తే తెలంగాణ'కు వివరణ ఇచ్చారు. అక్రమ నిర్మాణాలకు నోటీసులు జారీ చేయడంతో పాటు తదుపరి చర్యలు తీసుకునేందుకు రంగంలోకి దిగినట్లు తెలిపారు.

భరత్ నగర్ కాలనీ సమగ్రాభివృద్ధికి కృషి

బాలానగర్, ఏప్రిల్ 24 : భరత్‌నగర్ కాలనీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తానని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్ అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని భరత్ నగర్ కాలనీ ఎల్ఐజీలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ. 31 లక్షల నిధులతో రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భరత్‌నగర్ కాలనీ ఎల్ఐజీలో గతంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉండేదని , సమస్య పరిష్కారం కోసం డ్రైనేజీ పనులు పూర్తిచేసి రోడ్డు పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. డివిజన్ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయకుమార్, భిక్షపతి, సుదర్శన్ రెడ్డి, విజయకుమార్, ఉమాపతిగౌడ్, సోమయ్య, సాంబశివారెడ్డి, పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

రోడ్డు పనుల ప్రారంభంలో ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీశ్ గౌడ్, తదితరులు

'రాయదుర్గం' పాఠశాల హెడ్మాస్టర్‌ను అరెస్ట్ చేయాలి

డీసీపీకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కొండాపూర్, ఏప్రిల్ 24 : శేరిలింగంపల్లి మండల పరిధిలోని రాయదుర్గం (దర్గా) ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ ఎస్‌కే తాజ్‌బాబును అరెస్ట్ చేయాలని కేవీపీఎస్ శేరిలింగంపల్లి జోన్ కమిటీ ఆధ్వర్యంలో బాధితురాలితో కలిసి గురువారం మాదాపూర్ డీసీపీ వినీత్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాశ్‌కారత్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దర్గా హైస్కూల్ హెడ్మాస్టర్ ఎస్‌కే తాజ్ బాబు .. ప్రైమరీ స్కూల్‌లో వాచ్‌మెన్‌గాగా పనిచేస్తున్న మహిళను లైంగికంగా, కులం పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని, ఈ విషయమై గత నెల 28న రాయదుర్గం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని, బాధితురాలికి న్యాయం చేయాలని వినతిపత్రంలో కోరారు. డీసీపీ స్పందించి .. ఏసీపీ శ్రీకాంత్‌ను పిలిచి ఈ కేసును పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో కేవీపీఎస్ శేరిలింగంపల్లి జోన్ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు కృష్ణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

విప్లవాత్మక వ్యవసాయ ఆవిష్కరణలు, లాజిస్టిక్స్ సేవలు ప్రారంభం

కొండాపూర్, ఏప్రిల్ 24 : వ్యవసాయ రంగంలో విప్లవాత్మక ఆవిష్కరణలు, లాజిస్టిక్ సేవలను విస్తృతం చేసే దిశగా ఆర్ఏ మార్కెట్ తమ సేవలను ప్రారంభించింది. వ్యవసాయ రంగాన్ని, రైతులను శక్తివంతం తంగా రూపొందించే సమగ్ర పర్యావరణ వ్యవస్థ 'ఆర్ఏ మార్కెట్'ను గురువారం టీ హబ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకుడు శివ, సీఈవో రునిత్ రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ సరఫరా చైన్‌లో పరివర్తనాత్మక మార్పును ఆర్ఏ మార్కెట్ సూచిస్తుందన్నారు. ఇందులో సూక్ష్మ రుణాలు, బీమా పథకాలు వంటి ఆర్థిక పరిష్కారాలు ఉన్నాయన్నారు. వేలాది మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగామేలు చేయడంతోపాటు సుమారు 40000 ఉపాధి అవకాశాలను సృష్టిస్తుందన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కార్పొరేటర్ శ్రీకాంత్‌తో లక్ష్మీ ప్రియానగర్, జనప్రియ వెస్ట్ సిటీ కాలనీవాసులు

మియాపూర్, ఏప్రిల్ 24: కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి.. అభివృద్ధి పథంలో నడిపిస్తానని మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగుతామన్నారు. డివిజన్ పరిధిలోని లక్ష్మీ ప్రియా నగర్, జనప్రియ వెస్ట్ సిటీ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కార్పొరేటర్ శ్రీకాంత్‌ను ఆయన నివాసంలో గురువారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీల్లో చేపట్టాల్సిన పలు పనులను విన్నవించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ .. సమస్యలన్నింటినీ పరిష్కరించి తాగునీరు, రహదారులు, డ్రైనేజీ , వరద కాలువ వంటి మౌలిక వసతులను కాలనీల్లో కల్పిస్తామన్నారు. కాలనీ ప్రజలను భాగస్వామ్యులను చేస్తూ కార్యక్రమాలను కొనసాగించాలని వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులకు కార్పొరేటర్ సూచించారు. కార్యక్రమంలో శ్రీ లక్ష్మీ వెంకటనగర్ కాలనీవాసులు శ్రీనివాసరావు, మోహన్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, శివ కోటేశ్వరరావు, జనప్రియ వెస్ట్‌సిటీ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్, ఇమనియల్, ఇన్నారెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రామలింగం గౌడ్, సోమిరెడ్డి, భాస్కర్ రావు, మల్లికార్జున్, శర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఒడిశా నుంచి గంజాయి రవాణా..

- ఇద్దరు అరెస్ట్
- 94 కిలోలు స్వాధీనం

దుండిగల్, ఏప్రిల్ 24 : ఒడిశా నుంచి కర్ణాటకకు తెలంగాణ ఓఆర్ఆర్ మీదుగా నిషేధిత ఎండు గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను దుండిగల్ పోలీసులు, మేడ్చెల్ ఎస్ఓటీ సంయుక్తంగా పట్టుకున్నారు. ఈ సందర్భంగా గురువారం దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి వివరాలు వెల్లడించారు. భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన షేక్ మునవర్ (24), గంటసాల జగదీశ్(19) లు విలాసాలకు అలవాటుపడి ఒడిశా రాష్ట్రం, సుకుమా జిల్లా నుండి కర్ణాటక రాష్ట్రంకు గంజాయి రవాణా చేస్తుంటారు. వీరు కూలీలా వేషం వేసి వాహనాలు మారుతూ గంజాయిని తరలిస్తుంటారు. ఈక్రమంలోనే బుధవారం దుండిగల్ ఓఆర్ఆర్ నుండి ఎండు గంజాయిని తరలిస్తున్నారని సమాచారం రావడంతో పోలీసులు రంగంలోకి దిగారు, పోలీసులు, ఎస్ఓటీ విభాగాలు సంయుక్తంగా చేరుకొని సప్లయర్ ను అదుపులోకి తీసుకొని రూ.33 లక్షల విలువ గల 94 కిలోల గంజాయిని, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దేవా అలియాస్ సచిన్ పరారీలో ఉన్నాడు. మేడ్చెల్ జోన్ డీసీపీ కోటిరెడ్డి, ఎస్ఓటీ డీసీపీ శ్రీనివాస్, ఎస్ఓటీ అడిషనల్ డీసీపీ విశ్వప్రసాద్ ఆధ్వర్యంలో ఆపరేషన్ చేశామని ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దుండిగల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సతీశ్, ఎస్ఓటీ డీసీపీ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి బృందాన్ని ఉన్నత అధికారులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దుండిగల్, ఏప్రిల్24: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరల ప్రకారం.. బీహార్ ప్రాంతానికి చెందిన ప్రశాంత్ ప్రియదర్శి (35) నగరానికి వలస వచ్చి కుత్బుల్లాపూర్ గండి మైసమ్మ మండలం, చర్చి గాగిల్లాపూర్ ప్రాంతంలో నివాసం ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. గురువారం తన ద్విచక్ర వాహనంపై గండి మైసమ్మకు వెళ్తున్న క్రమంలో వెనకాల నుండి ఇన్నోవా కారు అతివేగం తో వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రశాంత ప్రియదర్శి రోడ్డుపై పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.